A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 113 గురువారం నవంబర్ 09- 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006

9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# నేటి నుండి వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభం.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్08 :

నేటి నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభమవుతుందని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల దగ్గరకు వెళ్లే సమయం ఆసన్నమయిందన్నారు. 2024 ఎన్నికల్లో గెలుపొందడమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యూహరచన చేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో 175 నియోజకవర్గాల్లో గెలుపొందాలని భావిస్తోంది.ఇందుకు సంబంధించి పక్కాగా స్కెచ్ వేస్తోంది. వైఎస్ జగన్ ప్రతీ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి ఖచ్చితంగా ప్రజల్లో ఉండేలా వైసీపీ ప్రణాళికలు రచిస్తోంది. ఇప్పటికే అనేక కార్యక్రమాలతో వైసీపీ ప్రజల్లో ఉంది. ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లాలని వ్యూహరచన చేస్తోంది. ఈనెల 9 నుంచి ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని వైసీపీ భావిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం అవసరం, వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా ఎందుకు ఉండాలి అనే ఆవశ్యకతను ప్రజలకు వైసీపీ వివరించనుంది. అలాగే మరో అవకాశాన్ని కూడా ఇవ్వాలని అభ్యర్థించనుంది. ఈనెల 9 నుంచి ఈ 'వై ఏపీ నీడ్స్ జగన్' జగన్ కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించనున్నారు.



## సీఎం జగన్ పై సంచల వ్యాఖ్యలు చేసిన పురందరేశ్వరి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 08:
కోడుమూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.రైతుభరోసా నిధులలో కేంద్ర వాటాను కూడా తన వాటాగా జగన్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు.



సిల్వర్ జుబ్లీ, ట్రిపుల్ ఐటీ కళాశాలలకు కేంద్రం నిధులు మంజూరు చేస్తే.. ఇప్పటి వరకు కనీస సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.
శ్రీశైలం డ్యాం మరమ్మత్తులకు కేంద్రం విడుదల చేసిన రూ. 720 కోట్లలో ఎంతమేర పనులు చేశారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వలసల నివారణలో జగన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, వలస నివారణ కొరకు ఉపాధి హామీ కింద కేంద్రం ఇచ్చిన నిధులను జగన్ పక్కదారి పట్టించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలపుడు రైతు పంటల మద్దతుధర స్థిరీకరణ కోసం ఫండ్ ఏర్పాటు చేస్తానని హామీచ్చిన జగన్.. తర్వాత మాటతప్పడం వాస్తవం కాదా అని మండిపడ్డారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఏటా కేంద్రం ఇచ్చిన రూ.350 కోట్ల నిధులు జగన్ జేబులోకి వెళ్తున్నాయని ఆరోపించారు. జిల్లాలో సాగు, తాగు నీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని పురందేశ్వరి విమర్శించారు.



## నేటి నుండి సీఎం జగన్ వైయస్సార్ జిల్లాలో రెండు రోజుల పర్యటన.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి నవంబర్ 08:

నేటి నుండి సీఎం జగన్ రెండు రోజులపాటు వైయస్సార్ జిల్లాలో పర్యటించనున్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటలకు రాయచోటిలో మండలి డిప్యూటీ చైర్మన్ జాకియా ఖానమ్ కుమారుడి వివాహ వేడుకకు హాజరవుతారు.ఆపై మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లోనూ పాల్గొంటారు. అనంతరం సొంత నియోజకవర్గం పులివెందులలో మధ్యాహ్నం 1:30 గంటలకు శ్రీ కృష్ణుడి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం శిల్పారామంను ప్రారంభిస్తారు. ఆపై శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ పాఠశాలకు సీఎం జగన్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది.ఆ తర్వాత పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని రాత్రి ఇడుపులపాయ వైయస్సార్ ఎస్టేట్ గెస్ట్ హౌజ్ లో బస చేస్తారు. 10వ తారీకు ఉదయం ఇడుపులపాయలు ఆర్ కే వ్యాలీ.. పోలీస్ స్టేషన్ నీ జగన్ ప్రారంభిస్తారు. ఆ తర్వాత జమ్మలమడుగులో కూడా మరో పోలీస్ స్టేషన్ ప్రారంభించడం జరుగుద్ది. అనంతరం ఎకో పార్క్.. వేముల మండలం ప్రజా ప్రతినిధులతో సమావేశం అవుతారు. పదవ తారీకు మధ్యాహ్నం తిరిగి తాడేపల్లికి పయనమవుతారు. ముఖ్యమంత్రి రెండు రోజుల పర్యటన సందర్భంగా జిల్లా అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది.

## లోకేష్ పాదయాత్ర ప్రారంభిస్తారా..?

## లేకపోతే పూర్తిగా నిలిపివేస్తారా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 08:
నారా లోకేష్ యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభిస్తారా? లేకుంటే పూర్తిగా నిలిపివేస్తారా? ప్రారంభించాలనుకుంటే ఎప్పుడు ప్రారంభిస్తారు?ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో చర్చ నడుస్తోంది. లోకేష్ పాదయాత్ర నిలిచిపోయి 55 రోజులు అవుతోంది. చంద్రబాబు అరెస్టుతో సెప్టెంబర్ తొమ్మిదిన పశ్చిమగోదావరి జిల్లా రాజోలులో పాదయాత్ర నిలిపివేశారు. ప్రస్తుతం చంద్రబాబు బెయిల్ పై బయటకు వచ్చినా పాదయాత్ర పై ఎటువంటి అప్డేట్స్ లేకపోవడంతో.. రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మిగిలిన నాలుగు జిల్లాల్లో పాదయాత్ర పై నీలి నీడలు కమ్ముకున్నాయి.ఈ ఏడాది జనవరి 27న కుప్పంలో లోకేష్ పాదయాత్ర ప్రారంభమైంది. అయితే తొలినాళ్లలోనే నందమూరి తారకరత్న అకాల మరణం, అధికార పక్షం అడ్డంకులు తదితర కారణాలతో లోకేష్ ఇబ్బంది పడ్డారు. అయినా సరే ముందుగా పాదయాత్రను కొనసాగించారు. రాయలసీమతో పాటు కోస్తాంధ్రలో విజయవంతంగానే యాత్ర పూర్తి చేశారు. సరిగ్గా పశ్చిమగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం లో పాదయాత్ర ఉండగా చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. దీంతో లోకేష్ పాదయాత్రను నిలిపివేసి.. తండ్రి కేసులకు సంబంధించి పర్యవేక్షణకు పరిమితమయ్యారు. ఆ మధ్యన తిరిగి పాదయాత్ర ప్రారంభిస్తారని ప్రకటన చేసినా.. అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు చంద్రబాబు బెయిల్ పై బయటకు వచ్చినా పాదయాత్ర విషయంలో మాత్రం ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు.
వచ్చే సంక్రాంతి తర్వాత ఏ క్షణంలోనైనా ఏపీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ వెల్లడి కానుంది. ఇప్పటికే ఏపీ ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. సన్నాహాలు కూడా ప్రారంభించింది. ఇటువంటి తరుణంలో ఎన్నికలకు ఉన్న వ్యవధి తక్కువే. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు కేవలం అనారోగ్య కారణాలతోనే మధ్యంతర బెయిల్ లభించింది. ఆయనకు రెగ్యులర్ బెయిల్ లభించాల్సి ఉంది. ప్రస్తుతం ఆ పని మీదే లోకేష్ నిమగ్నమయ్యారు. ఈనెల 8న చంద్రబాబు దాఖలు చేసుకున్న క్వాష్ పిటీషన్ పై సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించనుంది. చంద్రబాబుకు అనుకూలంగా తీర్పు వస్తే ఆయనకు కేసుల నుంచి శాశ్వత విముక్తి లభించినట్టే. అదే కానీ జరిగితే లోకేష్ పాదయాత్ర తిరిగి ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.
తూర్పుగోదావరి,విశాఖ,విజయనగరం, శ్రీకాకుళం



జిల్లాల్లో లోకేష్ పాదయాత్ర చేపట్టాల్సి ఉంది. ఇంకా వెయ్యి కిలోమీటర్ల మేర నడవాల్సి ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు చూస్తుంటే ఎన్నికలు సమీపిస్తున్నాయి. జనసేనతో సీట్ల సర్దుబాటు, తండ్రి కేసుల పర్యవేక్షణ తదితర కారణాలతో పాదయాత్ర పూర్తిస్థాయిలో పూర్తి చేయడం సాధ్యమేనా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఒకవేళ లోకేష్ పాదయాత్ర తిరిగి ప్రారంభించినా.. షెడ్యూల్లో మార్పులు చేస్తారని.. ప్రతి జిల్లాను టచ్ చేస్తూ దూరాన్ని తగ్గించుకునే అవకాశం ఉందని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ఈనెల 8 తరువాత లోకేష్ పాదయాత్ర తిరిగి ప్రారంభం కావడంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# నంద్యాల టీడీపీ టికెట్ మైనార్టీలకే..?

- త్రి సభ్య కమిటితో తెదేపా నేతల సమావేశం.
- సీమలో మైనార్టీ సీట్ల కేటాయింపుపై అధిష్టానం దృష్టి.
- ఒక్కొక్కరితో కమిటీ భేటీ
- మైనార్టీ కోటాలో ఫరూక్ వైపు కమిటి మొగ్గు!
- త్వరలో సస్పెన్స్ కు తెర

ఆంధ్ర ప్రగతి మంగళగిరి నవంబర్ 08: 2024 సార్వత్రిక ఎన్నికలకు టీడీపీ అధిష్టానం సన్నద్ధమవుతుంది. నియోజకవర్గాల వారిగా టిక్కెట్ల కేటాయింపుపై దృష్టి సారించింది. నంద్యాల జిల్లా టీడీపీ నేతలతో టీడీపీ అధిష్టానం నియమించిన త్రిసభ్య కమిటి సభ్యులతో సమావేశం అవుతున్నారు. నంద్యాల అసెంబ్లీ మైనార్టీకి అధిష్టానం జై కొట్టినట్లు తెలుస్తోంది. టీడీపీ అధిష్టానం నియమించిన త్రిసభ్య కమిటిలో రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి సభ్యులుగా ఉన్నారు. బుధవారం నంద్యాల టీడీపీ నేతలైన ఎన్ఎండి ఫరూక్, భూమా బ్రహ్మానందరెడ్డి, ఏవి సుబ్బారెడ్డి, వెదుర్ల రామచంద్రరావులతో కమిటి సమావేశమైంది. రాయలసీమలో అత్యధిక ఓటు బ్యాంక్ కలిగిన మైనార్టీలకు సీట్ల కేటాయింపుపై అధిష్టానం దృష్టి సారించింది. నంద్యాల టీడీపీ నేతలతో ఒక్కొక్కరితో కమిటి సమావేశమైంది. టీడీపీ నేతల అభిప్రాయాలను తెలుసుకుంది. మైనార్జీ కోటాలో ఫరూక్ వైపు కమిటి మొగ్గు చూపినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. టీడీపీ నేతలు కమిటితో సమావేశం ముగిసిన తర్వాత ఫరూక్, భూమా వర్గాల మధ్య సోషల్ మీడియా వేదికగా వార్ నడిచింది. టిక్కెట్ తమ నాయకుడి కంటే తమ నాయకుడికంటూ ప్రచారాన్ని హోరెత్తించారు. నంద్యాల సీటు విషయం పై సస్పెన్స్ కు తెర దించే దిశగా అధిష్టానం ఒడిఒడిగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో అందిస్తున్న కథనం ఇది.
నంద్యాల అసెంబ్లీ టికెట్ ను ప్రస్తుత ఇన్చార్జి భూమా బ్రహ్మానందరెడ్డితోపాటు మాజీ మంత్రి ఫరూక్ ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. కొత్త వారికి అవకాశం కల్పించే ఆలోచన ఉంటే తమ పేర్లను పరిశీలించాలని ఆర్ఎస్ఐసి మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వెదుర్ల రామచంద్రరావులు కోరుతున్నారు. నంద్యాల నియోజకవర్గంలో ఫరూక్, భూమా వర్గాలు విడివిడిగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూవస్తున్నాయి. రెండు నెలల క్రితం నంద్యాలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన విషయం పాఠకులకు విధితమే. అరెస్ట్ వ్యవహారంలో నంద్యాల టీడీపీ నేతలు వ్యవహరించిన తీరుపై అధినేత ఆగ్రహంతో ఉన్నట్లు కమిటి టీడీపీ నేతలకు స్పష్టం చేసింది. పార్టీ అధినేతను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేస్తుంటే ప్రతిఘటించడంలో విఫలమైనట్లు అధినేత భావిస్తున్నట్లు కమిటి సభ్యులు టీడీపీ నేతల దృష్టికి తెచ్చారు. టీడీపీ నేతల వ్యవహారంపై స్పష్టత వచ్చిన తర్వాత టిక్కెట్ అంశాన్ని పరిశీలిద్దామని అధినేత చెప్పినట్లు కమిటి సభ్యులు టీడీపీ
నేతలకు స్పష్టం చేశారు. అనంతరం ఒక్కొక్కరితో కమిటి సమావేశమైంది. టీడీపీ నేతల అభిప్రాయాలను తెలుసుకుంది. సీమలో అత్యధిక ఓటు బ్యాంక్ కలిగిన మైనార్టీలకు తప్పక సీట్లను కేటాయించాల్సి ఉన్నట్లు కమిటి స్పష్టం చేసింది. అందులో భాగంగా నంద్యాల అసెంబ్లీ సీటును అధిష్టానం పరిశీలిస్తున్నట్లు టీడీపీ నేతలకు కమిటి తెలిపింది. టిక్కెట్లు ఆశిస్తున్న నేతలు టిక్కెట్ దక్కకపోతే మీ అభిప్రాయం ఏమిటని తెలుసుకునే ప్రయత్నం కమిటీ చేసినట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి ఫరూక్ ప్రత్యక్ష రాజకీయాలకు నాలుగు దఫాలుగా దూరంగా ఉన్నారని, మైనార్టీ కోటాలో సీటు కేటాయింపు జరపాలని భావిస్తే ఎంత త్వరగా జరిపితే అంత త్వరగా ప్రజల్లోకి వెళ్లితే పార్టీ నుంచి బయటకు వెళ్లిన వారిని తిరిగి తెచ్చుకునే అవకాశం ఉంటుందని కొందరు టీడీపీ నేతలు తమ అభిప్రాయాలను తెలిపినట్లు తెలుస్తోంది. నంద్యాల అసెంబ్లీ సీటు మైనార్టీకి కేటాయిస్తే బలాబలాల అంశంపై
సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. నంద్యాల అసెంబ్లీతోపాటు నంద్యాల పార్లమెంట్లో అత్యధిక ఓటు బ్యాంక్ కలిగిన మైనార్టీలు, బలిజలు ఓట్లు ఎన్ని ఉన్నాయి, తదితర వివరాలను కమిటీ అడిగి తెలుసుకుంది.
ముందుగా భూమాతో కమిటి సమావేశమైంది. ఇద్దరి మధ్య మైనార్జీ అంశం చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. మైనార్టీకి సీటు కేటాయించాల్సి వస్తేఅభిప్రాయాన్ని కమిటీ కోరింది. భూమా నుంచి స్పష్టమైన అభిప్రాయం రాన్నట్లుగా తెలుస్తోంది. ఫరూక్ కు ఎంపి టిక్కెట్ ఇవ్వాలని ఆయన కమిటికి ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. పార్టీని నమ్ముకొని ఉన్నానని, పార్టీలో తన క్యాడరు న్యాయం చేయడం తన బాధ్యతని కమిటికి ఆయన స్పష్టం చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.2009 నుంచి పార్టీ కోసం అసెంబ్లీ సీటును వదులుకుంటూ వస్తున్నానని, తనకు అవకాశం కల్పించాలని ఆయన కమిటిని కోరినట్లు తెలుస్తోంది. అధిష్టానం అసెంబ్లీ సీటు కేటాయింపుపై ఇంత వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మైనార్టీ కోటాలో సీమలో కేటాయించాల్సిన సీట్లపై దృష్టి సారించినట్లు కమిటి సభ్యులు టీడీపీ నేతలకు స్పష్టం చేశారు. టీడీపీ నేతల నుంచి సేకరించిన అంశాలను అధినేత దృష్టికి తీసుకొని వెళ్తామని కమిటి టీడీపీ నేతలకు చెప్పింది. సాధ్యమైనంత త్వరలో నంద్యాల టిక్కెట్ అంశాన్ని వెల్లడిస్తామని టీడీపీ నేతలకు కమిటి స్పష్టం చేసింది. నలుగురు నేతలు కమిటితో సమావేశమైతే ఒక్కరు మినహా మిగిలిన సభ్యులు మైనార్టీ వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. నంద్యాల ఉప ఎన్నిక నాటి నుంచి నంద్యాల అసెంబ్లీలో అత్యధిక ఓటు బ్యాంక్ కలిగిన బలిజలకు న్యాయం జరపని విషయాన్ని టీడీపీ నేతలు కమిటి ముందు ఉంచినట్లు తెలుస్తోంది. టీడీపీ, జనసేన పొత్తుతో సార్వత్రిక ఎన్నికలకు వెళ్తున్న సమయంలో బలిజలకు స్పష్టమైన హామీని ఇస్తే సీమలో మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉన్నట్లు నేతలు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. టిడిపి అధిష్టానం నంద్యాల టికెట్ విషయంలో ఎవరికీ కేటాయిస్తుందో వేచి చూద్దాం.



# నేటి నుండి వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభం.

వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడమే పరమావధిగా వైసీపీ దూసుకెళ్తోంది. వైనాట్ 175 పేరుతో సీఎం వైఎస్ జగన్ ప్రజల్లోకి దూసుకెళు న్నారు. ప్రతీ బహిరంగ సభలోనూ.. వైసీపీ కార్యక్రమాల్లోనూ వై నాట్ 175 అంటూ సీఎం జగన్ పిలుపునిస్తున్నారు. ఈ సారి కుప్పం కూడా మనదే అంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నారు. ఇప్పటికే అనేక కార్యక్రమాలతో ప్రజల్లోకి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలను పంపేలా చూస్తున్నారు సీఎం వైఎస్ జగన్. తాజాగా మరో కార్యక్రమంతో ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రణాళికలు రచిస్తున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం ఇప్పటికీ నిర్వహిస్తోంది. ప్రతీ వైసీపీ నాయకుడు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల ఇంటికి వెళ్లి మరీ ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు అందిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా రాష్ట్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది వైసీపీ. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో అవసరమైన సర్టిఫికెట్లను ఎలాంటి ఛార్జీలు లేకుండా ఫ్రీగా వారం రోజుల్లో అందిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 1.60 లక్షల కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా వైద్య సేవలు అందించనుంది. ఒకవైపున ఈ కార్యక్రమాలు కొనసాగిస్తూనే మరోవైపు సామాజిక సాధికార యాత్రల పేరుతో బస్సు యాత్రలు కూడా నిర్వహిస్తోంది వైసీపీ. అక్టోబర్ 26న ప్రారంభమైన బస్సు యాత్రలు డిసెంబర్ నెలాఖరు వరకూ కొనసాగనున్న సంగతి తెలిసిందే.

ఇకపోతే తాజాగా 'వై ఏపీ నీడ్స్ జగన్' పేరిట కార్యక్రమం నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని నవంబర్ తొమ్మిది నుంచి ప్రారంభించనుంది. ఇప్పటికే ఈ కార్యక్రమంపై గత నెలలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలోనే సీఎం వైఎస్ జగన్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి ముందుకు తీసుకెళ్లేలా ఒకవైపు ప్రభుత్వ పరంగానూ... మరోవైపు పార్టీ పరంగానూ కార్యచరణ సిద్ధం చేసింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచిని అందరికీ తెలియజేయడమే వైసీపీ లక్ష్యం. గ్రామాల వారీగా ఎంత నగదు బదిలీ ఇచ్చాం, ఎంతమందికి ఎలా లబ్ధి జరిగింది అనేది ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలని వైసీపీ, ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల వారీగా ఏయే పథకాల ద్వారా లబ్ధిపొందారో చెప్పాలని, ఆ గ్రామంలో ఎంత మంచి జరిగిందో చెప్పాలని దిశానిర్దేశం చేశారు. ఏ పథకం ఎలా పొందాలో వారికి తెలియాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు. ఈ మేరకు కలెక్టర్లకు దీనికి సంబంధించి పలు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని... ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న పార్టీ వైసీపీ తప్ప మరొకటి లేదని ఇప్పటికే సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మరోవైపు సామాజిక వర్గాలకు, ప్రాంతాలకు సమన్యాయం చేశామని సీఎం జగన్ ఇప్పటికే తెలియజేశారు. మూడు ప్రాంతాల ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేలా మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నట్లు సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ఓ బాధ్యతగా అధికారాన్ని చేపట్టామని జగన్ వివరించారు. ప్రజలకు తొలి సేవకుడిగా పాలన అందిస్తున్నాం. కాబట్టే ఈ 52 నెలల కాలం చరిత్రలో నిలిచేలా మారిందని సీఎం వైఎస్ జగన్ ఇటీవలే వివరించిన సంగతి తెలిసిందే. ఇవే లక్ష్యాలతో వైసీపీ నాయకులు, ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లనుంది.



## నంద్యాల చెరువు కట్ట పై చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:
నంద్యాల పట్టణం చెరువు కట్ట ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో గ్రీన్ కో కంపెనీ వారిచే చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి,సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా చేపడుతున్న బోటింగ్, ల్యాండ్ స్కేపింగ్, తదితర వాటిని పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల జిల్లా అయిన తర్వాత నంద్యాల పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగానే పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు పట్టణంలో వివిధ ప్రాంతాల్లో పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంద్యాల జిల్లా టూరిజం శాఖ వారి ఆధ్వర్యంలో గ్రీన్ కో కంపెనీ వారు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణం చెరువు కట్ట ప్రాంతంలో చేపడుతున్న బోటింగ్, లాండ్ స్కెపింగ్, తదితర వాటిని పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పనులను నాణ్యతగా చేపట్టాలని ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, గ్రీన్ కో కంపెనీ ప్రతినిధులు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, స్థానిక వార్డు కౌన్సిలర్ పురందర్ కుమార్, వైఎస్ఆర్సిపి నాయకుడు దేశం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ వైద్యుల క్రీడా ఉత్సవానికి సీఎం జగన్‌ను ఆహ్వానించిన ఐఎంఏ ప్రతినిధులు.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి నవంబర్ 08:
సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి జాతీయ స్థాయి వైద్యుల క్రీడా ఉత్సవానికి రావాలంటూ ఆంధ్రప్రదేశ్ ఐఎంఏ ప్రతినిధులు ఆహ్వానించారు. విజయవాడలో ఈ నెల 22 నుంచి 26 వరకు జాతీయ స్థాయి వైద్యుల క్రీడా ఉత్సవాలు వైద్య, ఆరోగ్యశాఖలో విప్లవాత్మక నిర్ణయాలతో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం జగన్ ను ఐఎంఏ ప్రతినిధులు సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. వైద్యులు ఎదుర్కుంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన ప్రతినిధి బృందం, సానుకూలంగా స్పందించి పరిష్కరించనున్నట్లు ముఖ్యమంత్రి హామీ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ సాంబశివారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, మాజీ ఐఎంఏ జాతీయ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం, ఐఎంఏ రాష్ట్ర శాఖ ఫైనాన్స్ కార్యదర్శి డాక్టర్ ఎం.రవీంద్రనాథ్, జాతీయ వైద్యుల క్రీడా ఉత్సవాల నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కార్తీక్ తదితరులు ఉన్నారు.



## పాణ్యం మండలం లో విద్యాసంస్థల బంద్ విజయవంతం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:
విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణను ఆపాలని , కడప స్టీల్ ప్లాంటు నిర్మాణం తక్షణమే ప్రారంభించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి , యువజన , ప్రజా సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు నేడు నంద్యాలలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండే బంద్ కార్యక్రమం మొదలైందీ , దాదాపు అన్ని విద్యాసంస్థలు బందుకు మద్దతుగా స్వచ్ఛందంగా సెలవు ప్రకటించారు.
కొన్ని చోట్ల నేతలు బస్సులు ఆపి నిరసన తెలియజేశారు.
ఈ సందర్భంగా నంద్యాల జిల్లా సహాయక కార్యదర్శి బత్తిని ప్రతాప్, రాష్ట్ర నాయకులు వనం వెంకటాద్రి పాణ్యం యూవకులు రాజా,సతీష్, మధు, జానీ,మనోహర్ తదితరులు మాట్లాడారు. తరువాత పాణ్యం హై స్కూల్ నుండి 300 మంది విద్యార్థులతో బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ ఆపాలని అలాగే కడపలో స్టేలు ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేసి నిరుద్యోగ యు వతకు 90% ఉద్యోగం లు కల్పించిలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున విద్యార్థులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి10 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:
నంద్యాల పట్టణం 6వ వార్డుకు చెందిన రవి అనే వ్యక్తి లివర్ వ్యాధితో బాధపడుతూ వైద్యుల సూచనల మేరకు లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్ చేయించు కొనేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ పురంధర్ కుమార్ ను సంప్రదించి, ఆయన ద్వార ఎమ్మెల్యేను కలవడం జరిగింది. ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి వెంటనే స్పందించి సీఎంఆర్ ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు లెటర్ అఫ్ క్రెడిట్ 10లక్షల రూపాయలను ఆపరేషన్ కొరకు సంబంధిత స్టార్ హాస్పిటల్ కు సిఫారసు లేఖను వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నంద్యాల పట్టణానికి చెందిన రవి లివర్ వ్యాధితో బాధపడుతూ వైద్యుల సలహా మేరకు లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్ అవసరమని, ఆపరేషన్ చేయించుకునేందుకు తన వద్ద ఆర్థిక స్తోమత లేదని సహాయం చేయాలని స్థానిక కౌన్సిలర్ పురందర్ కుమార్ ద్వారా తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పరిస్థితిని గమనించి వెంటనే సీఎంఆర్ఎఫ్ కొరకు సంప్రదించి తక్షణమే 10లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆపరేషన్ కొరకు స్టార్ హాస్పిటల్ వారికి ఎల్ఓసి ద్వారా అందజేయడం జరిగిందన్నారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు.

## విద్య వైద్యానికి పెద్ద పీట వేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న ఎమ్మెల్యే శిల్పారవి.



ఆంధ్ర ప్రగతి గోస్పాడు నవంబర్ 08:
యాల్లూరు గ్రామంలో 170 వరోజు బుధవారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన గడపగడప కార్యక్రమం పాల్గొన్న నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి
ముందుగా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డికి గ్రామ వైసిపి నాయకులు మహిళలు ఘన స్వాగతం పలికారు లబ్ధిదారులతో మమేకమై ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలను గడపగడపకు తిరుగుతూ వివరించారు గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే వైఎస్ఆర్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న గొప్ప నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు ముఖ్యంగా విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తూ ఎవరు చేయలేని విధంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు కార్యక్రమం ద్వారా రూపొందించారని అలాగే ప్రభుత్వ ఆస్పటల్ కూడా ప్రైవేట్ హాస్పిటలకు దీటుగా ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వానిదే అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు శకుంతలమ్మ, యాల్లూరు సొసైటీ ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు బెక్కెం నాగేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పి పి జనార్దన్ రెడ్డి, అడ్వకేట్ మాధవరెడ్డి ,గ్రామ సర్పంచ్ గడ్డం రత్నమ్మ ,ఎంపీటీసీ లు భూరం భారతి, జజ్జరి కళ్యాణి బెక్కెం రామచంద్రారెడ్డి బెక్కెం రామేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి ,క్రైప శివరామిరెడ్డి ,మరియు గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# యాగంటికి మరోసారి అరుణాచల శోభ.

**-26వ తేది రాత్రి భారీ ఎత్తున జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం.**

**-స్వచ్ఛందంగా శివ భక్తులను యాగంటికి తరలించండి.**

**-27న కర్నూలులో టిటిడి ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 08:
నంద్యాల జిల్లా యాగంటి క్షేత్రానికి అరుణాచల శోభను తెచ్చే యత్నంలో పాణ్యం శాసన సభ్యుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి నిమగ్నం అయ్యారు. నలభై సంవత్సరాల నుంచి యాగంటేశ్వరుని భక్తునిగా కొనసాగుతున్న రాంభూపాల్ రెడ్డి ఇటీవల అరుణాచల క్షేత్రానికి తరచు వెళ్తూ అరుణాచలేశ్వరుడిని భక్తుడిగా కొనసాగుతున్నారు. అయితే తనకు అనేక వరాలు ప్రకటించడనే నమ్మకంతో యాగంటిని అన్ని రంగల్లో అభివృద్ధి చేయడంలో భాగంగా గత ఏడాది కార్తీక పౌర్ణమి సందర్భంగా యాగంటిలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దక్షణ భారతదేశ శైవ క్షేత్రల్లో అరుణాచలంలో వెలిగించే జ్యోతికి ఉన్న విలువ మరో పూజకు లేదు. దీంతో యాగంటిలో కుడా జ్యోతిని వెలిగించి, గిరిప్రదక్షిణ కుడా ఏర్పాటు చేయాలని అంశంలో నిమగ్నమైనట్లు బుధవారం నంద్యాల పట్టణంలోని వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి సమీపంలో ఉన్న గ్రామ ప్రజలను ఆహ్వానించారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతు అరుణాచలం వెళ్లలేని వారు అక్కడ భక్తుల రద్దీని తట్టుకోలేని వారు ఈనెల 26వ తేది రాత్రి యాగంటిలో జరిగే భారీ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. 1250 కీ.లోల ఆవు నెయ్యితో పాటు 150 మీటర్ల పోడవున్న వస్త్రంతో జ్యోతిని వెలిగించే కార్యక్రమం ఆరంభం అవుతుందని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ఎంత మంది భక్తులు వచ్చిన వారందరికి ఉచిత ప్రసాదాన్ని అందిచడంతో పాటు నీటి వసతిని కల్పిస్తామని అన్నారు. సమీప గ్రామాలకు చెందిన నాయకులు ఇతరులు ప్రజలకు ఉచితంగా వాహనాలను ఏర్పాటు చేసి భక్తులకు అరుణాచల జ్యోతిని సందర్శించే భాగ్యం కల్పించాలని రాంభూపాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమ విజయవంతం కోసం ఏ రూపంలోనైనా ముందుకు రావచ్చని వివరాలకు 94408 29999ను సంప్రదించవచ్చని చెప్పారు. ఈ సమావేశంలో పాణ్యం జడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డితో పాటు లలిత కాటన్ మిల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.
కర్నూలు పట్టణంలో కార్తీకమాసం సందర్భంగా కోటి దీపోత్సవ వేడుకను అంగరంగా వైభవగంగా తిరుపతి తిరుమల దేవస్థానం అధికారులు నిర్వహిస్తున్నారని కాటసాని అన్నారు. గత ఏడాది ఈ వేడుకను యాగంటి క్షేత్రంలో వేలాది మంది మహిళల సమక్షంలో నిర్వహించాలని రాంభూపాల్ రెడ్డి గుర్తు చేశారు. ఈనెల 27వ తేది పౌర్ణమి కావడంతో ఈ వేడుకను నిర్వహిస్తున్నారని ఈ వేడుకకు హాజరైయ్యే వారికి అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు



# సోమవారం జరిగిన బస్సు ఘటనకు ఆర్టీసీ డిఎం వివరణ.

ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 08:
డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ సోమవారం విలేకరి రజాక్ వలి పై దురుసు ప్రవర్తన, అనవసరమైన మాటజాలం, అమర్యాద ప్రదర్శించిన కండక్టర్ పై ఫిర్యాదు వచ్చిందని, ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, ఈ మధ్యకాలంలో మా ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఇలాంటి ఫిర్యాదులు వచ్చినప్పుడు తగిన విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని, అలాగే కొంతమంది ప్రయాణికులు కూడా డ్రైవర్లు, కండక్టర్లపై వారిని డ్యూటీలో ఉన్నప్పుడు దురుసుగా, దౌర్జన్యంగా ప్రవర్తించి, ప్రయాణికులే మా డ్రైవర్లు కండక్టర్ల మీద మళ్లీ ఫిర్యాదు చేస్తున్నారు. అది కూడా విచారణ చేసి అలాంటి ప్రయాణికుల మీద కండక్టర్లు, డ్రైవర్ల మీద ఎవరైతే ఘర్షణకు పాల్పడి దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారో అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి వారిపై కూడా చర్యలు తీసుకుంటామని, ప్రయాణికులు పట్ల ఎవరైనా మా సిబ్బంది డ్రైవర్ గాని, కండక్టర్ గాని దురుసు ప్రవర్తన, దుర్భాషలాడడం, దాడులు చేయడం వంటివి జరిగితే,0866 2570005 ఈ ఫోన్ నెంబరు విజయవాడ సెంట్రల్ కంప్లైంట్ చేసే నెంబర్, అలాగే డోన్ డిపో మేనేజర్ 9959225795 ఈ ఫోన్ నెంబర్ కు కూడా ప్రయాణికులు ఫిర్యాదు చేయవచ్చు అని విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. సోమవారం విలేకరి రజాక్ వలి పై జరిగిన ఘటనపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారని విలేకరులు ప్రశ్నించగా, డోన్ డిపోకు చెందిన ఏపీ 21 జెడ్ 0511 డ్రైవర్, కండక్టర్ పై ఫిర్యాదు వచ్చింది.ఈ ఫిర్యాదును మా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కి ఎంక్వయిరీ కి ఇచ్చామనీ, ఎంక్వయిరీలో తేలిన విషయాన్ని బట్టి ఈ యొక్క బస్సు డ్రైవర్, కండక్టర్ పై తప్పకుండా చర్యలు తీసుకుంటామని, ఆయన తెలియజేశారు. ఎన్ని రోజుల్లో ఈ విచారణ పూర్తవుతుందని విలేకరులు ప్రశ్నించగా, వీలైనంత త్వరలో ఈ విచారణ పూర్తి చేస్తామని వారు బదులు ఇచ్చారు.



అలాగే కంప్లైంట్ అన్నది లెటర్లో రాసి ఇవ్వాలా లేక వాట్సాప్ లో పెడితే చాలా అన్న విలేకరుల ప్రశ్నకు ఆయన సమాధానంగా, కంప్లైంట్ రాసి కూడా ఇవ్వచ్చు, లేకపోతే డోన్ డిపో డిఎం ఫోన్ నెంబర్ కి 9959225795 వాట్సాప్ లో కూడా కంప్లైంట్ చేయవచ్చని దానిని కూడా మేము కంప్లైంట్ గా తీసుకుంటామని, అలాగే ప్రయాణికులకు మా ఆర్టీసీ సిబ్బంది తరుపున ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటామని, ఏవైనా సమస్యలు వస్తే విలేకరులు మీ ద్వారా మా దృష్టికి తెండి దానిని మేము పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.



# నంద్యాలలో విద్యాసంస్థల బంద్ విజయవంతం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:
విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణను ఆపాలని , కడప స్టీల్ ప్లాంటు నిర్మాణం తక్షణమే ప్రారంభించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్ధి , యువజన , ప్రజా సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు నేడు నంద్యాలలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండే బంద్ కార్యక్రమం మొదలైందీ , దాదాపు అన్ని విద్యాసంస్థలు బందుకు మద్దతుగా స్వచ్ఛందంగా సెలవు ప్రకటించారు.కొన్ని చోట్ల నేతలు బస్సులు ఆపి నిరసన తెలియజేశారు.
ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాముడు , ఏఐవైఎల్ రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు , ఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి మధుకిరణ్ , పీడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు , డీవైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ , ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి నాగార్జున , ఎ.ఐ.ఎస్.బి జిల్లా ప్రధాన కార్యదర్శి తెలుగు మహేష్ , సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ తదితరులు మాట్లాడారు.

# వీరబ్రహ్మాం ఆయుర్వేద పీఠం ఆస్తులను కాపాడండి.

## -తప్పుడు పాస్ పుస్తకాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోండి.

## -వీర బ్రహ్మాం మఠం ఐదవ పీఠాధిపతి అశోక్ కుమార్.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ నవంబర్ 08:
మా పూర్వీకుల నుంచి సంక్రమించిన
వీరబ్రహ్మాం ఆయుర్వేద పీఠం ఆస్తులను కాపాడి.

తప్పుడు పాస్ పుస్తకాలు సృష్టించి ఉన్నత న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కందిమల్లయ్యపల్లె కడప జిల్లా కాలజ్ఞాన పీఠం మఠం మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలనిఆలమూరువీరబ్రహ్మాం ఆయుర్వేద ప్రస్తుత ఐదవ పీఠాధిపతి మఠం అశోక్ కుమార్ యూరప్ జగదేవ్ స్వామి ఉన్నతాధికారులను కోరారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా పూర్వీకులనుండి సంక్రమించిన భూములు రుద్రవరం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో సర్వేనెంబర్ 316. ఖాతా నెంబర్ 59 9నందు నాలుగు ఎకరాల 57 సెంట్లు భూమి మఠం అశోక్ కుమార్ పేరుతో పట్టాదారు పాస్ బుక్కులు రికార్డులు కలిగి ఉన్నామన్నారు. అయితే మాకు సంబంధించిన భూములను శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కందిమల్లయ్య పల్లె కడప జిల్లా కాలజ్ఞాన పీఠం మేనేజ్మెంట్ వారు మా పూర్వీకులు నుండి మాకు సంక్రమించిన భూములను కాజేయాలనె దుర్బుద్ధితో కమిషనర్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అనే పేరుతో నకిలీ పట్టాదారు పాస్ బుక్ సృష్టించి న్యాయస్థానాలో సమర్పించి కోర్టులను తప్పుదోవ పట్టించారు. అంతేకాకుండా 14 14 అడంగల్ పసిలిలో అనుభవంలో ఉన్నట్టు తప్పుడు రికార్డులను కోర్టుకు ఇచ్చారన్నారు. ఈ విషయమై రుద్రవరం మండల తాసిల్దార్ ను ఆర్ టి ఐ యాక్ట్ వాస్తవాలను తెలియ తెలియజేయాలని కోరామన్నారు. సదరు తాసిల్దార్ సర్వేనెంబర్ 316 భూములకు సంబంధించిన పాస్ పుస్తకములు రెవిన్యూ రికార్డులలో మఠంఅశోక్ కుమార్ మఠంప్రవీణ్ కుమార్ ర్లకు ఇచ్చి ఉన్నామని రాతపూర్వకంగా ఇచ్చారన్నారు. కమిషనర్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ పేరుతో ఎలాంటి పట్టాదారు పాస్ బుక్కులు మంజూరు చేయలేదని వారు తెలిపారన్నారు. 2003 సంవత్సరం




పసిలి రికార్డులో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కందిమల్లయ్యపల్లె వారు అనుభవంలో ఉన్నట్లు పస్లీలు తాము ఇవ్వలేదు ఇవి తప్పుడు రికార్డులు అని తాసిల్దార్ రాతపూర్వకంగా తెలిపార న్నారు. తప్పుడు పట్టాదారుపట్టాదారు పాసుపుస్తకాలుసృష్టించిన కాలజ్ఞానం మటం మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకొని మా ఆస్తులను కాపాడాలని వారు ఉన్నత అధికారులకు విన్నవించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు వీరబ్రహ్మాం ఆయుర్వేద పీఠం భక్తులు తదితరులు ఉన్నారు.

# ఈవీఎంల ప్రథమ స్థాయి పరిశీలన ఘట్టం పూర్తి.

## -జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 08:
ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన పూర్తయిందని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు.బుధవారం నంద్యాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో ఈవీఎంల భద్రత గోడౌన్లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన చివరి ఘట్టాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్లకు సంబంధించి ఎఫ్ ఎల్ సి కార్యక్రమం బెల్ ఇంజనీర్లు, రెవెన్యూ, ఇతర సిబ్బంది నిర్వహించిన ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తయిందన్నారు. ఇందులో పార్లమెంటుకు సంబంధించి 2030 కంట్రోల్ యూనిట్లు, 2509 బ్యాలెట్ యూనిట్లు, 2452 వివి ప్యాట్లు మొదటి దఫా పరిశీలన పూర్తిచేసుకుని ఓటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 1924 కంట్రోల్ యూనిట్లు, 2520 బ్యాలెట్ యూనిట్లు, 2451 వివి ప్యాట్లు మొదటి దఫా పరిశీలన పూర్తిచేసుకుని ఓటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ఒక్కొక్క ఈవీఎంలో 1200 ఓట్లు వేసే మిషన్లు 80, వెయ్యి ఓట్లు వేసే మిషన్లు 80, ఐదు వందల ఓట్లు వేసే 60 మిషన్లలో మాక్ పోల్ వేసే ప్రక్రియ కూడ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. గత నెల 16వ తేదీ ప్రారంభమైన ఈ వీఎంల మొదటి దఫా పరిశీలన ఘట్టం నేటితో ముగిసిందన్నారు. గోడౌన్ లో భద్రపరిచిన ఈవీఎంల నిఘా నిమిత్తం సెక్యూరిటీ గార్డ్స్ కొరకు నిర్మిస్తున్న షెల్టర్ ను కూడా కలెక్టర్ పరిశీలించారు.అంతకుముందు సిబ్బంది హాజరు పట్టికను అలాగే సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది హాజరుపట్టికను కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో వైఎస్సార్సీపీ పార్టీ తరపున శ్రీనివాసరెడ్డి, రవికుమార్, సాయిరాం రెడ్డి, ఎన్ఎండీ ఆరిఫ్, తెలుగుదేశం పార్టీ తరఫున రామలింగారెడ్డి, నరేంద్ర కుమార్ రెడ్డి, ఏఏపి పార్టీ తరపున ప్రదీప్, హరిశంకర్, సిపిఎం తదితర పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో, నోడల్ అధికారి సుబ్బారెడ్డి, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# రాయలసీమ హక్కుల సభను విజయవంతం చేయండి.

## -కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో వలన రాయలసీమ ఎడారే. -జీవోను నిలువరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.

## -అన్యాయం జరుగుతున్నా చలనం లేని ప్రజాప్రతినిధులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:
శ్రీబాగ్ ఒప్పందంలో భాగంగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆ దిశగా కార్యాచరణను పాలకులు చేపట్టలేదని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి విమర్శించారు. శ్రీబాగ్ ఒడంబడిక 86 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 16 న నంద్యాలలో జరిగే రాయలసీమ హక్కుల దినోత్సవ సభ సందర్భంగా సమితి కార్యవర్గ సభ్యులు కరపత్రాలను బుధవారం సమితి కార్యాలయంలో విడుదల చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చిందని వారు గుర్తు చేసారు. ప్రజల ఆశలను, ఆకాంక్షలను గుర్తించిన పాలక పక్షం శ్రీ బాగ్ ఒప్పందాన్ని గౌరవిస్తూ కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని శాసనసభలో ప్రకటించిందని వారు తెలిపారు. అయితే అందుకు తగ్గట్టుగా కార్యాచరణ చేపట్టకపోవడమేగాక, కృష్ణా నది యాజమాన్య బోర్డును, విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయాలను కూడా కర్నూలు లో ఏర్పాటు చేయకుండా విశాఖకు తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాలను వారు ఆక్షేపించారు.
కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 6 న తీసుకొచ్చిన చీకటి చట్టం నిలువరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని, ప్రభుత్వ అలసత్వం వలన రాయలసీమ ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కె.సి.కెనాల్, యస్.ఆర్.బి.సి., యల్.యల్.సి., హెచ్.యల్.సి. లకు ఉన్న నీటి హక్కులలో కోత విధించి, ఆ నీటిని తెలంగాణ ప్రాజెక్టులకు కేటాయించడానికి ఈ చీకటి చట్టం తెచ్చి నెల రోజులు గడిచినా రాయలసీమ



ప్రజాప్రతినిధులలో చలనం రాలేదని విమర్శించారు. పోలవరం ద్వారా ఆదా అయ్యే కృష్ణా జలాలతో రాయలసీమకు లబ్ది జరగడం అటుంచి, ఈ చీకటి చట్టంతో రాయలసీమకు వున్న నీటి హక్కులలో తీవ్రంగా కోతపడుతున్న విషయాన్ని కూడా ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.
కడప, కర్నూలు జిల్లాలకు త్రాగునీటిని అందించే అలగనూరు రిజర్వాయర్ కు గండి పడి ఐదేళ్ళు అయి పశువులకు ఆవాసంగా మారిందనీ, ఈ రిజర్వాయర్ మరమ్మత్తులకు కేవలం 83 లక్షల రూపాయలు కూడా కేటాయిచకపోవడంతో రిజర్వాయర్ నిరుపయోగంగా వుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం జీవో నెంబరు 365/8-7-2020 ద్వారా రాయలసీమలో నిర్మాణంలో వున్న అనేక ప్రాజెక్టులను నిలుపుదల చేయడమే కాకుండా, ఈ ప్రాజెక్టులను ఐదు సంవత్సరాల వరకు పనులు చేపట్డకుండా నిషేధం విధించడం రాయలసీమ ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రతీకని అన్నారు.
పాలకులు శ్రీబాగ్ ఒప్పందాన్ని గౌరవిస్తున్నాం అంటూనే రాయలసీమకు చేస్తున్న అన్యాయాలను నిలువరించడానికి, రాయలసీమ హక్కుల సాధన, మరియు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చీకటి చట్టం రద్దు దిశగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఉద్యమం చేయడానికి నంద్యాలలో నవంబరు 16 న రాయలసీమ హక్కుల దినోత్సవ సభను నిర్వహిస్తున్నామని ఈ సభలో రైతులు, విద్యార్థులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తన పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆంధ్రాబ్యాంక్ ఏ.జి.యమ్. శివనాగిరెడ్డి, మహమ్మద్ పర్వేజ్, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, షణ్ముఖరావు, భాస్కర్ రెడ్డి, పట్నం రామడు, సౌదాగర్ ఖాసీం మియా, నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.



- ముున్సిపల్ డంపింగ్ యార్డ్ కు సర్జికల్ వేస్ట్ తరలింపు.
- సర్జికల్ వేస్ట్ కాలుస్తుండడంతో అనారోగ్యం పాలవుతున్న ప్రజలు.
- ఆసుపత్రుల నుంచి డంపింగ్ యార్డ్ కు చేరుతున్న సర్జికల్ వేస్ట్.
- సర్జికల్ వేస్ట్ డంపింగ్ యార్డ్ లో వేయడానికి అనుమతులు వున్నాయా?
- సింగం.. 3 సినిమాను తలపిస్తున్న డంపింగ్ యార్డ్.
- పేదప్రజల ప్రాణాలు కాపాడండి.
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపైచర్యలేవి.


# పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 08:

సినీ నటుడు సూర్య నటించిన సింగం..3 సినిమాను తలపిస్తుంది నంద్యాల మున్సిపల్ డంపింగ్ యార్డు. నంద్యాలలోని ఆసుపత్రుల నుంచి వచ్చే సర్జికల్ వేస్ట్ డంపింగ్ యార్డు లో కాల్చడంతో దాని నుండి వెలువడే పొగతో చిన్నారుల ప్రాణాలు బలి తీసుకున్న నేపథ్యంలో కళ్ళకు కట్టినట్టుగా సినిమాలో చూపించారు. సినిమాలో మెడికల్ మాఫియా ఆస్ట్రేలియా లో వున్న ఆసుపత్రుల నుంచి వచ్చే సర్జికల్ వేస్ట్ ను కంటైనర్ల ద్వారా ఇండియా కు తరలించి ఇక్కడ గుట్టుచప్పుడు కాకుడా డంపింగ్ యార్డు ల్లోకి తరలిస్తూ చెత్తతో పాటు నిప్పుపెట్టడం తో వాతావరణం కాలుష్యం కావడంతో 16 మంది చిన్నారులు ఊపిరి ఆడక చనిపోయిన విషయాన్ని సినిమాలో చూపించిన విషయం పాఠకులకు తెలిసిందే.సినిమాలో చూపించిన విధంగానే నంద్యాల మున్సిపల్ డంపింగ్ యార్డు పరిస్థితి కూడా సింగం సినిమాను తలపిస్తోంది.ఈ నేపథ్యంలోనే గత ఆరు నెలలుగా కౌన్సిల్ లో డంపింగ్ యార్డ్ సమస్య పై ప్రతిపక్ష కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున ఎన్ని సార్లు మున్సిపల్ డంపింగ్ యార్డ్ నుండి వెలువడుతున్న పొగ తో పివి నగర్ ప్రజలు తీవ్ర అనారోగ్య గురువుతున్నారని ఎన్నిసార్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, చైర్మన్ మరియు శానిటేషన్ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడం అందరికీ తెలిసిన విషయమే. నంద్యాల పట్టణ శివారులోని భీమవరం వెళ్లే దారిలో ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ కు నంద్యాల లోని కొన్ని ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ ట్రాక్టర్ల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా క్రింది భాగంలో సర్జికల్ వేస్ట్ ను తీసుకొస్తూ,వాటిపై చెత్తా చెదారాన్ని తీసుకొస్తూ ఎవరికి అనుమానం రాకుండా అక్కడే వదిలేస్తున్న విషయం కనిపెట్టింది.సర్జికల్ వేస్ట్ ను చెత్త తో కాల్చడం వల్ల వచ్చే పొగతో కొందరు అనారోగ్యాల పాలవుతున్నారు.సర్జికల్ వేస్ట్ అంటే ఆసుపత్రుల్లో నుంచి వచ్చే సూదులు,గ్లౌజ్,మాస్క్,కాటన్,సెలైన్ బాటిల్స్,ఆపరేషన్ చేసి తొలగించిన పదార్థాలు,టాబ్లెట్స్,సిరప్ లు ప్లాస్టిక్ కవర్లలో చుట్టి వస్తున్నాయి.ప్రభుత్వ నిభందనల మేరకు ప్రతి ఆసుపత్రిలో రోజు వచ్చే సర్జికల్ వేస్ట్ ను పోల్యూషన్ బోర్డ్ కు సంభందించిన వాహనం లో సేకరించి ఏ రోజుకు ఆ రోజు సర్జికల్ వేస్ట్ ను కాల్చిపడేయాలనే నిబంధన వుంది.కాని నంద్యాలలో కొన్ని ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ ప్రతి రోజూ ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డు కు చేరుతోంది. అయితే ఈ మున్సిపల్ డంపింగ్ యార్డు సుమారు 14 ఎకరాల విస్తీర్ణంలో వుంది. డంపు యార్డ్ పూర్తిగా నిండిపోవడంతో చెత్త ను తొలగించడానికి 56 వేల మెట్రిక్ టన్నులు ను తొలగించేందుకు ప్రభుత్వం దాదాపు5.50 కోట్లను విడుదల చేసినట్లు అధికారులు చెప్పుకొస్తున్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి లోనే గడువు ముగిసినట్టు తెలుస్తోంది. ఇంతలో ఏమి అయిందో ఏమో గాని నాటి నుంచి నేటి వరకు చెత్త తరలించే సూచనలు కనిపించలేదు.లోగుట్టు పెరమాళ్లకు ఎరుక అన్న చందంగా డంపింగ్ యార్డు లో ఈ తతంగమంతా నడుస్తుంది.కొన్ని ఆసుపత్రుల వద్ద చెత్త పన్నుతో పాటు ఆసుపత్రి స్థాయిని బట్టి ప్రతి నెల 1000,2000,3000 ఇంకా పెద్ద,పెద్ద ఆసుపత్రుల వద్ద పెద్ద మొత్తం లో తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు తీసుకుంటారు తప్ప బిల్లులు కూడా ఇవ్వరని కొందరుఆరోపిస్తున్నారు.కొందరు చెత్త పన్ను తో పాటు సర్జికల్ వేస్ట్ కు అదనంగా చెల్లిస్తామని బహిరంగంగా చెప్పలేమనిచెబుతున్నారు. డంపింగ్ యార్డ్ కు సర్జికల్ వేస్ట్ రావడంలో తప్పు ఆసుపత్రుల యాజమాన్యాలదా..? అధికారులదా..? మరియు సిబ్బందిదా. ? తేల్చాల్సి ఉంది. అదేవిధంగా డంపు యార్డులో విద్య పదార్థాలకు నిప్పు పెట్టడంతో అందులో నుండి వెలబడే పగ వల్ల డంప్ యార్డు కు సమీపంగా ఉన్న పివి నగర్ ప్రజలు ఆయాసం ఉబ్బసం శ్వాస కోసం తీవ్ర అనారోగ్య పాలవుతూన్నారు. ప్రధానంగా మున్సిపల్ డంప్యార్డు పొగ సమస్యను ఒకటవ వార్డు కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున





మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదేవిధంగా అనేకసార్లు డంప్ యార్డ్ దగ్గర కౌన్సిలర్ నాగార్జున ఆధ్వర్యంలో పీవీ నగర్ ప్రజలు డంప్ యార్డ్ ను ఇక్కడి నుండి తొలగించాలని అనేకసార్లు నిరసన తెలియజేశారు. ప్రతిరోజు డంపు యార్డ్ నుండి వెలువడే పొగతో పివి నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపాల్సిన మున్సిపల్ అధికారులు పీవీ నగర్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అంతేకాకుండా డంప్ యార్డ్ నుండి వెలుపడే పొగ పివి నగర్, హరిజనవాడ, బయటిపేట, నీలి వీధి, సంజీవనగర్, గాంధీ చౌక్, జగజ్జనని నగర్, ఆత్మకూరు బస్టాండ్, ఫారుక్ నగర్, తదితర ప్రాంతాలలో ఈ పొగ వ్యాపిస్తున్నది. ముఖ్యంగా పివి నగర్ హరిజనవాడ ప్రాంతాల లో నివసించే ప్రజలు రెక్కాడితే తే గాని డొక్కాడని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు మున్సిపల్ డంప్ యార్డ్ నుండి వెలుపడే పొగతో పాటు, పక్కనే ఉన్న స్మశాన వాటికలో శవాలను దహనం చేస్తుండడంతో వాటి నుండి వచ్చే పోగతో పివి నగర్ హరిజనవాడ లోని పేద ప్రజ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ డంపు యాడ్ నుండి వచ్చే పొగతో తమ ప్రాణాలు పోతున్నాయని, కాపాడమంటూ ప్రజల అధికారులు వేడుకుంటున్నారు. అదేవిధంగా నంద్యాల లోని ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ తీసుకొనే వెళ్ళే వాహనం ఆ సర్జికల్ వేస్ట్ ఎక్కడ వేస్తుందో చేసినప్రయత్నంఫలించలేదు. కర్నూల్ నుంచి ప్రతి రోజు వాహనం వస్తుందని కొందరు చెపుతున్నారు కానీ, తీసుకుపోతున్న సర్జికల్ వేస్ట్ ఎక్కడ వేస్తున్నారు?ఎక్కడ కాలుస్తున్నారూ? అనేది అధికారులు చెప్పాల్సి వుంది.నంద్యాల జిల్లా అయినా కొన్ని ప్రధాన కార్యాలయాలు కర్నూల్ లో వుండడంతో నంద్యాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా పొల్యూషన్ కంట్రోల్ కార్యాలయం నంద్యాలలో లేదు. నంద్యాల పర్యవేక్షించాల్సిన పివి నగర్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులపై చర్యలు వుంటాయో?క్రింది స్థాయి సిబ్బందిని బలిచేస్తారో? వేచి చూద్దాం.అధికార పార్టీ,ప్రతి పక్ష పార్టీ,వామ పక్షాలు,విద్యార్థి సంఘాలనాయకులు,మరి యుమేధావులు డంప్ యార్డ్ ను సందర్శిస్తే నిజానిజాలు మీ కళ్ళతో చూడవచ్చు.కాసులకు కక్కుర్తి పడి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మరో సారి పునరావృతం కాకుండా చూడాలని ప్రజల కోరుతున్నారు.

